క్లుప్తంగా

సౌత్‌జోన్ ఖోఖో పోటీలకు ఇద్దరు ఎంపిక



నరసరావుపేట రూరల్: సౌత్‌జోన్ ఖో–ఖో పోటీలకు నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఈనెల 16,17తేదీలలో గుంటూరు విజ్ఞాన్ నిరూల కళాశాలలో నిర్వహించిన జేఎన్‌టీయూకె అంతర్ కళాశాలల ఖో–ఖో ఎంపిక పోటీలలో కళాశాలకు చెందిన ఎస్.పూజిత, జి.రమ్య అఖిల పాల్గొని ప్రతిభ కనబర్చినట్టు తెలిపారు. కేరళలోని కాలికట్ యూనివర్సిటీలో నిర్వహించే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళల ఖోఖో పోటీలలో విద్యార్థినులు వర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

ఎంపికైన విద్యార్థినులను కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీల్, వ్యాయామ అధ్యాపకులు ఎల్.కృష్ణారెడ్డి, ఎన్.ఆంజనేయులు, పి.విజయ్‌కుమార్‌లు అభినందించారు.

చిన్నారులకు తప్పకుండా టీకా వేయించాలి

జిల్లా టీకా అధికారి గీతాంజలి

శావల్యాపురం: 0–5 సంవత్సరాలలోపు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా చేయించాలని జిల్లా టీకా అధికారి బత్తుల గీతాంజలి అన్నారు. శనివారం మండలంలోని కనమర్లపూడి గ్రామంలో చిన్నారులకు టీకా వేయు కార్యక్రమాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా గీతాంజలి మాట్లాడుతూ వారంలో ప్రతి బుధవారం, శనివారం ప్రత్యేకంగా చిన్నారులకు టీకా వేసే కార్యక్రమం అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాల్లోని వైద్య ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో పారదర్శకంగా జరుగుతుందన్నారు. 10 రకాల వ్యాధినిరోధక టీకాలు చిన్నారులకు వైద్య ఆరోగ్య సిబ్బంది అంకిత భావంతో పని చేయాలన్నారు. బాలింతలకు టీకా గురించి అవగాహన కల్పించాలన్నారు. టీకా చేసిన ప్రతిచిన్నారి సమగ్ర వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ఆరోగ్య కార్యకర్త దాసరి రాజ్యలక్ష్మి, ఆశవర్కర్, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నరసరావుపేట రూరల్: అంతర్ రాష్ట్ర పాలిటెక్నిక్ కళాశాలల ఆటల పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపికైనట్టు తిరుమల ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ వైవీ నారాయణ శనివారం తెలిపారు. ఈనెల 17నుంచి 20వ తేదీ వరకు గుంటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన 27వ అంతర్ జిల్లా పాలిటెక్నిక్ కళాశాలల ఆటల పోటీలలో షెటిల్ విభాగంలో కళాశాలకు చెందిన బోరుగడ్డ జాయ్‌కుమార్ సింగిల్స్‌లో ప్రథమస్థానం, జాయ్‌కుమార్, ఎస్‌కె నజీర్ డబుల్స్‌లో ప్రథమస్థానం సాధించినట్టు తెలిపారు. అలాగే బాలికల విభాగంలో ఎస్.దాక్షాయణి సింగిల్స్ విభాగంలో ప్రథమస్థానం, ఎస్.దాక్షాయణి, ఎస్‌కె సమీరా డబుల్స్‌లో ద్వితీయ స్థానం సాధించినట్టు వివరించారు. వీరు వైజాగ్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. విద్యార్థులను కళాశాల డైరక్టర్ వైవీ నారాయణ, ప్రిన్సిపల్ ప్రసాదరావు, ఫిజికల్ డైరెక్టర్ బి.ఆంజనేయులు అభినందనలు తెలిపారు.

విద్యుత్ చౌర్యం సామాజిక నేరం

వినుకొండ(నూజెండ్ల): విద్యుత్‌శాఖ విజిలెన్స్ విభాగ అధికారులు సారధ్యంలో ఆక్రమ మార్గంలో విద్యుత్ చౌర్యనికి పాల్పడిన వారిపై దాడులు చేసి అపరాధరుసుం విధించినట్లు నరసరావుపేట డివిజన్ విద్యుత్‌శాఖాధికారి సిహెచ్.రాంభోట్ల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా రాంభోట్ల మాట్లాడుతూ జిల్లా విద్యుత్‌శాఖాధికారి పి.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని నూజెండ్ల, ఐనోవోలు,జంగాలపల్లి, మేకపాడు,ముక్కల్లుం, లక్ష్మీపురం,రెడ్డిపాలెం,పువ్వాడ, తదితర గ్రామాల్లో విద్యుత్ అధికారులు విస్తృత తనిఖీలు చేసినట్లు తెలిపారు. ఈతనిఖీలలో 49 మంది అధికారులు,147 మంది సిబ్బంది 49 బృందాలుగా ఏర్పడి 3318 సర్వీసులు తనిఖీలు చేసి 112 మంది విద్యుత్ వినియోగదారులపై రూ. 4 లక్షల 67 వేలు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. ఈదాడులలో డీఈఈలు కె.రవికుమార్, టి.శ్రీనివాసరావు, ఏఈ కోటేశ్వరరావు,చంద్రశేఖర్, ఎం. సతీష్, శివశంకర్, కె.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చిన జననేత జగనన్న

- వాడవాడలా మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవం
- నాటి వైఎస్సార్ సీపీ ఐదేళ్ల సువర్ణ పాలనను గుర్తుచేసిన నేతలు
- కేకులు కోసి, శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



వి.రెడ్డిపాలెంలో వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో 53 కేజీల కేక్‌ను కట్ చేస్తున్న నేతలు



జాలాదిలో జగన్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు

యడ్లపాడు: ప్రజలకు ఇచ్చిన హామీలను 90 శాతానికిపైగా నెరవేర్చి రాష్ట్రంలో సుపరిపాలన చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ఘంటా శంకర్ చెప్పారు. శనివారం పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్ని శంకర్ ఆధ్వర్యాన యడ్లపాడు మండలం జాలాది గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రతిపక్ష నాయకుడిగా, ముఖ్యమంత్రిగా జగన్ జైత్ర యాత్రను, అలాగే ఆయన పాలనా సమయంలో మండలంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి పనులు గురించి నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఘంటా రాము, ఘంటా రాఘవయ్య, జరుగుల శేషగిరిరావు, మానం శంకరరావు, ఉర్లగుంట శ్రీనివాసరావు, కర్రా అల్ఫోన్స్, కోటయ్య, రావిపాటి వెంకట్రావు, పుల్లగూర ఆదాం, కొండేటి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ(నూజెండ్ల): స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల ప్రకారం పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ చైర్మన్ అమ్మిరెడ్డి అంజిరెడ్డి, ఎంపీపీ పగడాల జయశ్రీ వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ దండు చెన్నయ్య, జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు పీఎస్ ఖాన్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, న్యాయవాది ఎమ్మెల్యే ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గాబ్రియేలు, మున్సిపల్ కౌన్సిలర్ సానాల పుల్లయ్య, పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుప్పట్లు, పండ్లు పంపిణీ

పట్టణంలోని రజా హుస్సేన్ పంజాలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా దూదేకుల హుస్సేన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు పీఎస్‌ఖాన్, షేక్ రఫీ, షేక్ అమీర్, అత్తర్ నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం...

మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు పీఎస్ ఖాన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద నిరుపేదలకు, అభాగ్యులకు, అనాధలకు అన్నదాన కార్యక్రమం చేశారు.

న్యాయవాది చింతలచెర్వు ఆధ్వర్యంలో....

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, న్యాయవాది చింతలచెరువు వెంకిరెడ్డి ఆఫీస్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగ రీజనల్ కోఆర్డినేటర్ కొమ్మిరెడ్డి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో..

బొల్లాపల్లి: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలను మండలంలోని గ్రామగ్రామాన శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ బాలికల వసతి గృహంలో ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంక్షేమ ప్రగతికి నిదర్శనమే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, పార్టీలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపడ్డారని కొనియాడారు. రాబోవు రోజుల్లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తుందని, మరోమారు జగనన్న ముఖ్యమంత్రి అవడం ఖాయమని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు వస్త్రాలు బహుకరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ కన్వీనర్ మట్టి రాజయ్య, పార్టీ నాయకులు బత్తి గురవయ్య, జ్యోత్స్న, అన్నెం పున్నారెడ్డి, తిప్పిశెట్టి కోటేశ్వరరావు, ముంద్రు వెంకటేశ్వర్లు, కొల్లి బంగారయ్య, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, పత్రా జార్జ్, ఎం. నాసరయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్లలో...

నాదెండ్ల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గణపవరం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, కౌన్సిలర్లు షేక్ ఆదంవలి, తులం సుధాకర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. గ్రామంలోని తులశీవనం వృద్ధాశ్రమంలో కేక్ కట్‌చేసి జననేతకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో..

రొంపిచర్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. వి.రెడ్డిపాలెం, మర్రిచెట్టుపాలెం, మాచవరం తదితర గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించి అండగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వి.రెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన 53 కేజీల జన్మదిన కేక్‌ను ఆయన కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామానికి వెళ్లిన డాక్టర్ గోపిరెడ్డికి గ్రామస్తులు ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో మండల కన్వీనర్ కురుగుంట శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ పచ్చవ రవీంద్రబాబు, మాజీ సర్పంచ్ పునుగోటి వెంకట్రావు, మైనార్టీ నాయకులు కరీం, బీరం భాస్కర్‌రెడ్డి, పడాల హనిమిరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: మండలంలోని గుంటుపాలెం,శావల్యాపురం, పిచికలపాలెం, తదితర గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించినట్లు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ భీమని అంకారావు తెలిపారు. శావల్యాపురంలో మతుకుమల్లి వెళ్ళు ప్రధాన రహదారి కూడలి మార్గంలో వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన కేకు కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గుంటుపాలెంలో వైఎస్ విగ్రహం వద్ద అభిమానులు కార్యకర్తలు నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోతురాజు, మండల కోఆప్షన్ సభ్యులు దూదెకుల హుస్సేన్, మండల కోఆర్డినేటరు రమణారావు, బీసీ నాయకులు పొట్లూరి ఏడుకొండలు, ఈశ్వరయ్య, పొట్టిపాటి శ్రీను కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో భోజన ప్యాకెట్లు అందిస్తున్న నాయకులు



వినుకొండలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



వినుకొండలో పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న పీఎస్ ఖాన్, హుస్సేన్



గణపవరం తులశీవనం వద్ద కేక్‌కట్‌చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వలేటి, నాయకులు



పిచికలపాలెంలో వేడుకల్లో పాల్గొన్న అభిమానులు



బొల్లాపల్లిలో విద్యార్థులచేత కేక్ కట్ చేస్తున్న నాయకులు

క్రీస్తు జననం లోకానికి శుభకరం

సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి విడదల రజిని



సెమీ క్రిస్మస్ ప్రార్థనల్లో మాజీ మంత్రి రజిని

చిలకలూరిపేట: క్రీస్తు జననం లోకానికి శుభకరమని, క్రీస్తు ప్రబోధాలు సర్వమానవాళిని సన్మార్గంలో నడిపేందుకు దోహదపడతాయని మాజీ మంత్రి విడదల రజిని చెప్పారు. పట్టణంలోని ఎన్‌ఆర్‌టీ రోడ్డులో ఉన్న ఆమె నివాసంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముందుగా క్రైస్తవ ప్రముఖులతో కలసి క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. సెమీ క్రిస్మస్‌ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్న, నాయకులు కొచ్చెర్ల కిషోర్, దాసరి చిట్టిబాబు, దాసరి మర్దు, బుల్లెబ్బాయి, గేరా మునలయ్య, కొచ్చెర్ల జాన్సన్, రమేష్, కన్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్ల: మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైతన్యనగర్ కాలనీలోని క్రీస్తు లూథరన్ దేవాలయంలో ఎస్సై జి.పుల్లారావు పాల్గొని వంద మంది వృద్ధులు, అనాధలు, పేదలకు వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఫాస్టర్ బి.మోహన్‌రావు క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. సైనికోద్యోగి జొన్నలగడ్డ కిరణ్‌కుమార్‌రెడ్డి అందించిన ఆర్థిక సాయంతో రగ్గులు పంపిణీ చేశారు.

కేజీబీవీలో...

నాదెండ్ల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆదివారం నుంచి క్రిస్మస్ సెలవులు ఉన్నందున ప్రిన్సిపల్ మాధవీలత, ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులకు వివిధ రకాల పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం ఫాస్టర్ బి మోహన్‌రావును శాలువాలతో సత్కరించారు.

ఘనంగా సెమిక్రిస్మస్ వేడుకలు

నరసరావుపేట రూరల్: ఏఎంరెడ్డి విద్యా సంస్థల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సెమిక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి పాల్గొని కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు కార్యక్రమంలో బి.ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ పి.భార్గవ భూషణ్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్.మల్లికార్జున, ప్రిన్సిపల్ డాక్టర్ కె.కృష్ణారెడ్డి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులకు ఘన సన్మానం



నరసరావుపేట: విధి నిర్వహణలో ఆదర్శంగా నిలుస్తూ అత్యధిక ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లు, అత్యధిక ఆదాయం తీసుకొచ్చిన కండక్టర్లకు శనివారం అధికారులు పూల దండలతో సన్మానించి బహుమతులు అందజేశారు. గ్యారేజ్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి డిపో మేనేజర్ జీవీఎస్ఎస్ కుమార్ హాజరై ఆదర్శ ఉద్యోగులుగా ఎంపికైన డ్రైవర్లు పి.రవిబాబు, కేకే.రెడ్డి, కే.భూషణం, కె.ఎలీషా, పి.రాముడు, ఏకే.రామయ్య. పి.బొల్లయ్య, షేక్ ఎం. సుబాని. కె.పుల్లారావు, ఎస్.బ్రహ్మం, ఎం.ఎస్.రావులను అభినందించి ఘనంగా సన్మానించారు. మిగిలిన ఉద్యోగులందరూ కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని డిపో అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అసిస్టెంట్ మేనేజర్ అన్నపూర్ణ, గ్యారేజీ ఇంచార్జ్ లావణ్య, సేఫ్టీ డ్రైవింగ్ ఇనస్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి చేయాలి

ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ



మాట్లాడుతున్న ఎండీవో మాథ్యుబాబు

రొంపిచర్ల: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు అధికారులు అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి వివరించారు. ఎండీఓ కె.మ్యాథ్యూ బాబు మాట్లాడుతూ మండలంలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో చేపడుతున్న సిమెంట్ రోడ్లు, సైడ్ కాలవల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ బి.నిర్మల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ గ్రామ సదస్సులను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. రైతుల పొలాలకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. కొనకంచివారిపాలెం గ్రామ సర్పంచ్ పానుగోటి నాసరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

శానంపూడిలో రెవెన్యూ గ్రామసభ

శావల్యాపురం: మండలంలోని శానంపూడి గ్రామసచివాలయంలో రెవె న్యూ గ్రామసభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు కె.సుజాత పాల్గొని మాట్లాడుతూ భూపరమైన వివాదాలకు తావులేకుండా ఉండటానికి రెవెన్యూ గ్రామసభలు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూముల కొలతలు తప్పులు సవరణలు తదితర మార్పు లు చేర్పులు చేసుకునేందుకు రైతులు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం వివిధ సమస్యలపై రైతులు ఇచ్చిన అర్జీలను రెవెన్యూ అధికారులు స్వీకరించారు.

పెద్దవరం స్కూల్లో ధ్యాన దినోత్సవం



ధ్యానం చేస్తున్న విద్యార్థులు

వినుకొండ (నూజెండ్ల): ప్రపంచ మొదటి ధ్యాన దినోత్సవం సందర్భంగా మండలంలోని పెద్దవరం గ్రామంలోని ఎంపీపీ స్కూల్లో శనివారం వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ డిసెంబరు 21ని ఐక్యరాజ్యసమితి ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జీవితంలో రోజురోజుకు పెరుగుతున్న ఒత్తిడి హింస క్షీణిస్తున్న విశ్వాసాలు పరస్పర సంబంధాలు వంటి ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు ధ్యానమే సమగ్రమైన పరిష్కారం చూపగలరని భారతదేశ పండిట్ రవిశంకర్ తన ప్రసంగాల్లో తెలిపినట్లు వివరించారు. చిన్ననాటి నుంచి ధ్యానం పట్ల విద్యార్థులకు తల్లిదండ్రులు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులచే వివధ రకాల యోగాసనాలు వేయించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.